# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 01-10-2016**

పరిశ్రమలకు 15 శాతం పన్ను రాయితీతో పాటు 15 శాతం అదనపు తరగుదల (డిప్రిసియేషన్) అవకాశం కల్పిస్తూ కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సిబీడిటి) జారీ చేసిన ఉత్తర్వులు తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు వర్తిస్తాయి. వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామిక కార్యకలాపాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 32 ఏడి, 32 (1)ల క్రింద ప్రత్యేక ప్రయోజనాలు కలిగిస్తున్నది. ఇందుకు సంబంధించి పన్ను రాయితీలు పొందే రాష్ట్రాల జాబితాలో తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. తెలంగాణ, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమలకు పన్ను రాయితీ, అదనపు పెట్టుబడి రాయితీ కల్పిస్తూ ఈ ఏడాది జులై 20వ తేదీన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దినీ ప్రకారం తెలంగాణలోని రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్లగొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలకు కాకుండా, 13 జిల్లాలకూ పన్ను రాయితీలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీంతో అప్పుడు ఆంధ్రప్రదేశ్ లో పన్ను రాయితీలు పొందే జిల్లాల ప్రకటన రాలేదు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరం రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు పన్ను మినహాయింపు విధాన అమలు చేయాలనే తమ పాత నిర్ణయాన్నే కేంద్రం మళ్ళీ వెల్లడించింది. కేవలం వెనుకబడిన జిల్లాలకే ఈ పన్ను రాయితీలు ఇవ్వాలనే విధాన నిర్ణయానికి లోబడే కేంద్రం తాజా నిర్ణయం తీసుకుంది. వెనుకబడిన జిల్లాలకు కల్పించిన ఈ వెసులుబాటు వల్ల పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రోత్సాహం లభిస్తుంది. కేంద్రం నిర్ణయం వల్ల 2015 ఏప్రిల్ 1 నుంచి 2020 మార్చి 31 వరకు ఎవరైనా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అందుకోసం వినియోగించిన ప్లాంటు, మిషనరీ కోసం చేసిన ఖర్చుపై 15 శాతం అదనపు పెట్టుబడి రాయితీ లభిస్తుంది. 15

శాతం అదనపు తరుగుదల ప్రయోజనం కూడా లభిస్తుంది. ఆదాయపు పన్ను చట్టం కింద ఇప్పటికే లభిస్తున్న రాయితీలకు ఇవి అదనంగా అందుతాయి.

**సిపిఆర్ఓ టు సిఎం**